ర్థినులు కాకర్లపూడి నీలిమరాజు, హెమశిల్ప ప్రిన్సిపాల్ శ్రీమతి ఎ. బాలకొండలరావు నట్టు వాంగంలో ప్రదర్శించిన అంశాలు వీనులవిందు గా, నయనానందకరమయ్యాయి. వీరిద్దరూ చేసిన 'మరకతమణిమయ' ఆరభిరాగ అంశం శిల్పభంగిమలను తలపిస్తూ చక్కటి కొరియోగ్రఫీకి అద్దం పట్టింది. అలాగే విడిగా చేసిన గాయతి వనమాలి (హేమశిల్ప), సారసముఖి (నీలిమ) అంశాలు నృత్య, నృత్తాల్లో వారికిగల ప్రతిభాపాటవాలను ప్రతిబింబించాయి.

తృతీయ భాగంలో ద్వారకానగర్ శ్రీకృష్ణ విద్యామందిరంలోనున్న నృత్య కళాభారతి విద్యార్థులు టి. సుగుణారాణి, అవసరాల శ్రీవాసవి ప్రిన్సిపాల్ అవసరాల రుక్మాజీరావు నృత్య దర్శకత్వంలో నటేశకౌత్వం, శివాష్టకం, పలుకుతేనెలతల్లి అన్నమాచార్య కీర్తన, దేవులపల్లి రచించిన విప్రనారాయణ నృత్య నాటకంలోని 'వెడలెరా ఒయ్యారులు' మొదలైన అంశాలు ప్రదర్శించి పలువురి మన్ననలు పొందారు. ముఖ్యంగా గానం వారి నర్తనానికి మరింత వన్నె తెచ్చింది.

ఈ నృత్య ప్రదర్శనలకు అవసరాల రుక్మాజీరావు, శ్రీమతి ఎ. బాలకొండలరావు (నట్టువాంగం), బి. వరహాలు (గానం), జి. వెంకట్రావు (మృదంగం), పట్రాయని నారాయణమూర్తి (వీణ), ఎ. సత్యవిశాల్ (వయొలిన్), టి. అచ్యుతరావు (ఫ్లూట్), కె. మారుతి, కె. మూర్తి (ఆహార్యం) ప్రభృతులు గాత్ర, వాద్య, సాంకేతిక సహకారమందించి విజయవంతం చేశారు.